హరీశ్‌రావును కలిసిన కూకట్‌పల్లి కార్పొరేటర్



మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును సోమవారం కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి పెళ్లికి రావాలని కోరుతూ వివాహపత్రికను అందజేశారు. అందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు తప్పకుండా వస్తానని హామీనిచ్చినట్టు కార్పొరేటర్ సత్యనారాయణరావు తెలిపారు.

కూకట్‌పల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి)



ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

● జడ్సీ అపూర్వ్‌చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, మే 5 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జడ్సీ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జడ్సీ అపూర్వ్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణికి 13 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్‌కు 9, ఇంజనీరింగ్ విభాగానికి 2, ఎలక్ట్రికల్, పార్కులకు సంబంధించి ఒక్కో ఫిర్యాదు వచ్చినట్టు జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.



జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న మాధవరం కాంతారావు

అనధికార షాపులను తొలగించండి

● స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక చైర్మన్ కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 5 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ సర్వీసు రోడ్డులో అనుమతి లేని వ్యాపారాల వల్ల ఆ మార్గంలో రాకపోకలు, పార్కింగ్‌కు ఇబ్బంది అవుతోందని, వెంటనే ఆ షాపులను తొలగించాలని స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక చైర్మన్ మాధవరం కాంతారావు అధికారులను కోరారు. ఈ మేరకు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 నుంచి జేఎన్‌టీయూ వరకు గల సర్వీసు రోడ్డులో పోకిరీల ఆగడాల వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనుమతులు లేని వ్యాపారులను అక్కడి నుంచి పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు చర్యలు తీసుకోని యెడల స్థానికులతో కలిసి ప్రజాఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ అభియాన్ సభ్యులు శ్రీకర్ రావు, వినోద్‌గౌడ్, నర్వ పవన్, తోట రమేశ్, సుధా రవి, రేవతి, గోపి, వెంకటరమణ, ఆకుల రాము, లహరి, భగవంతరెడ్డి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

సమస్యల పరిష్కారానికి కృషి

● ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, మే 5(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తనకు సమాచారం అందించాలని, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ డివిజన్ ప్రజలకు హామీనిచ్చారు. సోమవారం డివిజన్‌లోని భరత్‌నగర్, ఎస్పీనగర్‌లో జలమండలి, విద్యుత్ అధికారులతో కలిసి పర్యటించారు. కలుషిత నీటి సమస్య, లో ప్రెషర్, వీధి దీపాలు, లోవోల్టేజీ తదితర సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్పీనగర్ అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి వినోద, మాజీ అధ్యక్షురాలు జ్యోతిగౌడ్, రాములుగుప్తా, సంతోశ్, కృష్ణారెడ్డి, రాజేశ్, శ్రీను, ప్రభు, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీలోని తాగునీటి సమస్యను జలమండలి అధికారులకు వివరిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

లో ప్రెషర్ సమస్యను పరిష్కరించండి

● బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో తాగునీటి లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి జలమండలి అధికారులను కోరారు. జలమండలి కూకట్‌పల్లి సెక్షన్ డీజీఎం ప్రియ, మేనేజర్ సతీష్‌తో కలిసి సోమవారం కార్పొరేటర్ రాజీవ్‌గాంధీనగర్, శ్రీశ్రీనగర్‌లో పర్యటించారు. సమస్యను ప్రత్యక్షంగా అధికారులకు వివరించారు. స్పందించిన అధికారులు సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని కార్పొరేటర్‌కు హామీనిచ్చారు. కార్యక్రమంలో రాజీవ్‌గాంధీనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కార్యదర్శి ఎస్‌కే సురేశ్, సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, సోఫీ, షేక్ అరబ్, కృష్ణ, కిట్టు, దుర్గేశ్, షహిదాబేగం పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, మే 5 (ఆంధ్రజ్యోతి): హోప్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం మజ్జిగ పంపిణీ చేస్తున్నట్టు ఆ సంఘం సభ్యుడు తుమ్మల మోహన్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కేపీహెచ్‌బీ రోడ్ నంబర్-1లో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. పాదాచారులు, వాహనదారులు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు రోజూ చల్లని నీరు అందిస్తున్నామని ఆయన తెలిపారు.

సున్నం చెరువుకు మహర్దశ



సున్నం చెరువులో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న బుల్డోజర్లు

- ఆక్రమణలు తొలగించిన హైడ్రా
- ఊపందుకున్న పూడికతీత పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

అల్లాపూర్, మే 5 (ఆంధ్రజ్యోతి): సున్నం చెరువు రూపురేఖలు మారనున్నాయి. సున్నం చెరువు పరిసర ప్రాంతాల ఆక్రమణలను హైడ్రా అధికారులు గతంలోనే తొలగించారు. ప్రస్తుతం చెరువు పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. కొద్ది రోజుల్లోనే చెరువు నిండుకుండలా కనిపించనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా అధికారులతో జీహెచ్ఎంసీ వారు కూడా చెరువులో మురుగు నీరు కలవకుండా, చెత్తాచెదారం లేకుండా చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పూడికతీత పనులు షురూ..

అల్లాపూర్ సహా పరిసర ప్రాంత ప్రజలకు మణిహారంగా ఉన్న సున్నం చెరువు పూడికతీత పనులు షురూ అయ్యాయి. చెరువుల ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటైన హైడ్రా.. తొలిదశలోనే సున్నం చెరువు పరిసర ప్రాంతాల ఆక్రమణలను కూల్చారు. అప్పట్లో ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారింది. చెరువుల ఆక్రమణల కూల్చివేతపై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేసినా హైడ్రా తన పనిని ఆపలేదు. ప్రస్తుతం చెరువులో పూడిక తీత పనులు చేపట్టింది. ప్రత్యేక ప్రణాళికతో సున్నం చెరువు అభివృద్ధికి కృషి చేస్తున్నామని హైడ్రా అధికారులు చెబుతున్నారు. సున్నం చెరువులోని అత్యధిక భాగంలో నీరు ఖాళీ చేయించారు. పూడికతీత పనుల్లో బుల్డోజర్లు నిమగ్నమై ఉన్న దృశ్యాలు స్థానికుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి. కాగా ఇటీవల సున్నం చెరువు అభివృద్ధి పనులను కార్పొరేటర్ సబీహాబేగం పరిశీలించారు. మరికొద్ది నెలల్లో సున్నం చెరువు నిండుకుండలా జళకళలాడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

చెత్త తొలగింపునకు చర్యలు...

ఒకవైపు చెరువు పునరుద్ధరణ పనులు ఊపందుకుంటున్న వేళ.. పద్మావతి కాలనీ, సైబర్‌ట్రీ, గాయత్రినగర్ కాలనీలలోని వారం కొందరు రోజూ తమ ఇంట్లోని చెత్తను సున్నం చెరువు కట్టపై పారేస్తున్నారు. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. జీహెచ్ఎంసీ సిబ్బంది రోజు సున్నం చెరువు కట్టపై ఉన్న చెత్తను తొలగిస్తున్నా రోజు గడిచేకొద్ది మళ్లీ అదే పరిస్థితి నెలకొంటుంది. సున్నం చెరువు అభివృద్ధి విషయంలో హైడ్రా అధికారులకు జీహెచ్ఎంసీ అధికారులు తోడై చెరువుపై స్థానికులు చెత్త వేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని, అధికారులు కాలనీల్లో పర్యటించి చెత్తపై అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. మొత్తానికి సున్నం చెరువు అభివృద్ధి కావడం.. ప్రజాప్రతినిధులు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని జగపతిహిల్స్ మొత్తానికి మణిహారం లాంటి ప్రదేశాన్ని అందించబోతున్నందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మురుగునీరు కలవకుండా..

కాలనీలలోని మురుగు సున్నం చెరువులో కలవకుండా అధికారులు ప్రత్యేక నాలాలోకి మళ్లించారు. అయినా కొన్ని బస్తీల మురుగు నేటికీ సున్నం చెరువులో కలుస్తూనే ఉంది. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ కొద్ది మురుగును కూడా నాలాకు మళ్లిస్తే వానాకాలం నాటికి సున్నం చెరువు పూర్వ వైభవం సంతరించుకుంటుందని, ఆహ్లాదభరిత వాతావరణాన్ని ఆస్వాదించొచ్చని కాలనీవాసులు ఆకాంక్షిస్తున్నారు.



పూడికతీత పనులను పరిశీలిస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం (ఫైల్)

ఎమ్మెల్యే కృషితో వాకింగ్ ట్రాక్



సున్నం చెరువు సుందరీకరణ అల్లాపూర్ సహా పరిసర ప్రదేశాలకు మణిహారంలా ముస్తాబవనుందని ఘంటాపథంగా చెప్పగలను. ఇటీవలే మా సంక్షేమ సంఘం తరపున హైడ్రా కమిషనర్‌ను కలిశాం. సున్నం చెరువును అభివృద్ధి చేస్తామని చెప్పారు. పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే కృష్ణారావు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన కృషితో చెరువు చుట్టూ 2 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్‌కు ప్రణాళిక సిద్ధమవుతున్నట్టు తెలిసింది. అనుకున్నవన్నీ జరిగితే గాయత్రినగర్‌తో పాటు జగపతిహిల్స్, మాదాపూర్, బోరబండ, ఎన్ఆర్ఆర్‌పురం, సైబర్‌ట్రీ ప్రాంతాలకు వన్నె సంతరించుకుంటుంది.

- కృష్ణారావు, అధ్యక్షుడు, గాయత్రినగర్ సంక్షేమ సంఘం

దోమల బెడద తగ్గుతుంది



నేను కొన్నేళ్లుగా గాయత్రినగర్‌లో నివాసం ఉంటున్నా. ఇక్కడ దోమల బెడద ఎక్కువగా ఉంది. వానాకాలం అయితే మాకు దోమలతో చాలా ఇబ్బంది పడతాం. ఇప్పుడు సున్నం చెరువును అధికారులు అభివృద్ధి చేయడం ఓ శుభసూచకం. చెరువు సుందరీకరణతోనైనా దోమల బెడద తగ్గుతుందని ఆశిస్తున్నా.

- వెంకటాచార్యులు, గాయత్రినగర్ నివాసి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

● శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
● కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి డివిజన్ల పరిధిలోని 30 లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కల్యాణలక్ష్మి, షాదీముబార్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు సాయం చేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. 30 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.30.03లక్షలు పంపిణీ చేశామని, ఈ డబ్బును వృథా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, రాగం నాగేందర్‌యాదవ్, నాయకులు సంజీవరెడ్డి, అక్తర్, ఇబ్రహీం, సమ్మారెడ్డి, ఖాసీం, మహ్మద్ బేగ్, మోజేష్, అష్రాఫ్, కరీం, నర్సయ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో మంగళవారం రూ.2.48 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. ఈస్ట్ సాయినగర్, మొగులమ్మ బస్తీ, పీజేఆర్‌నగర్, దత్తాత్రేయకాలనీ, శంషిగూడ ఇంద్రహిల్స్, హెచ్ఎంటీ శాతవాహననగర్, జయనగర్‌లో సీసీ రోడ్ల పనులను ప్రారంభించనున్నారు.

క్రీడల్లోనూ రాణించాలి: నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు ప్రతి ఒక్కరూ క్రీడల్లోనూ రాణించాలని ఓల్డుబోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. మల్లికార్జునా కాలనీ భాగ్యశ్రీ గార్డెన్‌లో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ -2025, తెలంగాణ ఓపెన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ -2025 పోటీలు సోమవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ అల్ మాస్టర్స్ పురుషులు, మహిళల విభాగంలో గెలుపొందిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలోని కొవ్వును కరిగించి ఎముకలను దృఢంగా ఉంచేందుకు వెయిట్ లిఫ్టింగ్ దోహదపడుతుందన్నారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకే ఓల్డుబోయినపల్లిలో వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు ఏర్పాటు చేయించినట్టు ఆయన తెలిపారు. అనంతరం పోటీల నిర్వాహకులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వాహకులు అనిల్, శేషుయాదవ్, అరుణ్‌యాదవ్, విక్రమ్‌యాదవ్, రాకేశ్, నాయకులు జంగయ్య, మన్నె ఉదయ్ కుమార్, నర్సింగ్‌రావు, ఆనంద్‌యాదవ్, కృష్ణ యాదవ్, గణేశ్‌చారి, బుర్రి యాదగిరి, నరేందర్‌యాదవ్, రాజుయాదవ్ పాల్గొన్నారు.



వెయిట్ లిఫ్టింగ్ విజేతలతో కార్పొరేటర్ నర్సింహ యాదవ్

అక్రమ వలసదారులు దేశం వీడాల్సిందే

● బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

కూకట్‌పల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో నిబంధనలకు విరుద్ధంగా నివాసం ఉంటున్న బంగ్లా, పాక్ దేశస్థులు వెంటనే దేశాన్ని విడిచి వెళ్లాలని బీజేపీ మేడ్చల్ జిల్లా (అర్బన్) అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావులు అన్నారు. అక్రమవలసదారులు దేశం వీడాలంటూ కూకట్‌పల్లి 121 డివిజన్‌లోని పలు కాలనీల్లో బీజేపీ శ్రేణులు సోమవారం ప్లకార్డులు, ఫ్లెక్సీలు పట్టుకుని నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిచర్యలకు పూనుకుందన్నారు. దేశ భద్రత విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్న వారికి సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దేశ భద్రతకు సంబంధించిన విషయంలో భారతపౌరులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బీజేపీ నాయకులు సూర్యప్రకాశ్‌రావు, సూర్యారావు, పద్మయ్య, నాగరాజు, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్‌పూల్ పునఃప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, మే 5 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ఇండోర్ స్టేడియంలో సోమవారం స్విమ్మింగ్‌పూల్ పునఃప్రారంభించారు. ఇటీవల ఓ ప్రైవేట్ ఏజెన్సీ ఇచ్చిన గడువు ముగియడంతో జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ అధికారులు ఇండోర్ స్టేడియాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ సోమవారం సర్కిల్, స్పోర్ట్స్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ఏజెన్సీ వారు డబ్బులను వాపస్ ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వారు సామగ్రి తీసుకువెళ్లేందుకు మరో మూడు రోజులు గడువు ఇస్తున్నట్టు జోనల్ కమిషనర్ తెలిపారు. ఇండోర్ స్టేడియం బాధ్యతలను గేమ్స్ ఇన్‌స్పెక్టర్ వీరానందంకు అప్పగించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గాజులరామారం మే 5(ఆంధ్రజ్యోతి): అప్పు తీసుకున్న వ్యక్తిని డబ్బులు అడగడంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సూరారం పీఎస్‌లో సోమవారం చోటుచేసుకుంది. శ్రీనివాస్, లక్ష్మి దంపతులు 20 సంవత్సరాలుగా సూరారంలోని శివాలయనగర్‌లో ఉంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం అదే ప్రాంతంలో ఉంటున్న యూసూబ్ వద్ద శ్రీనివాస్ రూ.9 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. వడ్డీ కట్టలేని పక్షంలో శ్రీనివాస్ ఇంటిని జప్తు చేసుకునేటట్లు ఒప్పంద పత్రంలో రాసుకున్నారు. కొన్ని నెలలుగా శ్రీనివాస్ వడ్డీ కట్టకపోవడంతో యూసూబ్ భార్య ఆశాబేగం శ్రీనివాస్ ఇంటికి వచ్చి డబ్బులు తిరిగివ్వాలని అడిగింది. మనస్తాపం చెందిన శ్రీనివాస్ సోమవారం ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నాడు. శ్రీనివాస్ భార్య లక్ష్మి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకున్నట్టు సీఐ భరత్‌కుమార్ తెలిపారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రమేశ్

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేశ్ అన్నారు. స్థానిక వీబీఆర్ గార్డెన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకుల సమావేశం, జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలను చేపడుతోందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ కుట్రలను కాంగ్రెస్ ఎప్పటికప్పుడు తిప్పి కొడుతుందని, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులపై అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

అభివృద్ధి పనుల పరిశీలన

హైదర్‌నగర్, మే 5 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పటేల్ కుంట పార్కులో జరుగుతున్న సుందరీకరణ పనులు, వాకింగ్‌ట్రాక్, ఫౌంటేన్ హెడ్ వంటి అభివృద్ధి పనులను కార్పొరేటర్ రోజాదేవి సోమవారం పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి గడువులోగా పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీపడొద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ శ్రీలేఖ, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు


కేపీహెచ్‌బీకాలనీ, మే 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 105, క్యారెట్ 21, గోబిపువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 19, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 90, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 20, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

5 కిలోల గంజాయి పట్టివేత

● ఇద్దరి రిమాండ్

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు సోమవారం పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డివిజన్ మాధవినగర్‌లోని కుక్కల సంపత్, కనుమూరి సాయి అనే ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా నుంచి గంజాయి తెప్పించుకుని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి నగరంలోని పలు ప్రాంతాల్లో విక్రయించేందుకు సిద్ధమయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగరర్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం ఆ ఇంటిపై దాడి చేసి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇద్దరిని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. వీరిద్దరితో పాటు మరో వ్యక్తి కూడా గంజాయి అమ్ముతున్నట్టు తెలిసింది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని, త్వరలోనే అతణ్ణి పట్టుకుంటామని బాలానగర్ పోలీసులు తెలిపారు.

సినిమాకు వెళ్తున్నానని చెప్పి వ్యక్తి అదృశ్యం



లక్ష్మణ్

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): సినిమాకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. దామోదర సంజీవయ్య కాలనీలో నివాసముండే లక్ష్మణ్(38) ఈ నెల 1న ఉదయం 10 గంటలకు సినిమాకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. ఐదు రోజులు కావొస్తున్న ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని ఆచూకీ కోసం సమీప బంధువులు, స్నేహితుల వద్ద వెతికారు. దీంతో సోమవారం లక్ష్మణ్ కుటుంబ సభ్యులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. లక్ష్మణ్ తెలుగు, హిందీ, మరాఠీ భాషలు మాట్లాడుతాడని, అప్పుడప్పుడు మతిస్థిమితం లేనట్లు వ్యవహరిస్తాడని అతని సోదరుడు నాగేశ్ ఫిర్యాదులో పేర్కొనట్లు సీఐ నర్సింహారాజు తెలిపారు.

పచ్చదనం కనుమరుగు

అధ్వాన స్థితిలో హుడా ట్రేడ్ సెంటర్ కాలనీ పార్కు

- ఎండిపోయిన బోరుబావి
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

గచ్చిబౌలి, మే 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ కాలనీ ప్రశాంతతకు మారుపేరు. కాలనీలో ఎక్కడచూసినా పచ్చని చెట్లు కనిపిస్తుంటాయి. లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఈ కాలనీలో పెద్ద, చిన్న వ్యాపారులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు నివాసం ఉంటున్నారు. ఇక కాలనీలో ఉన్న రెండు పార్కులతో మరింత ప్రశాంతత సంతరించుకుంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వృద్ధులు, పిల్లలు ఈ పార్కుల్లో సేదతీరతారు. పార్కులు సైతం పరిశుభ్రతకు నిలయంగా ఉంటాయి. అయితే ప్రస్తుతం ఇక్కడ ఆ పరిస్థితి లేదు. నిత్యం స్థానికులతో కళకళలాడే పార్కులు నేడు వెలవెలబోతున్నాయి. అందుకు ప్రాధాన కారణం నీరు లేక పచ్చదనం పూర్తిగా కనుమరుగు కావడమే. రెండు నెలల నుంచి బోరు బావి నుంచి చుక్క నీరు రావడం లేదని పార్కు వాచ్‌మెన్ పోచయ్య చెప్పాడు.

పైపులైన్ ద్వారా నీటి సరఫరాకు అవకాశం

అయితే రెండవ పార్కు మార్కెట్ పక్కనుంచి పెద్ద పార్కుకు పైపులైను ద్వారా నీటిని సరఫరా చేసుకునే అవకాశం ఉన్నా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు తెలిపారు. రెండవ పార్కు నుంచి కేవలం 800 మీటర్ల మేర పైపులైను ద్వారా తీసుకువచ్చి పెద్ద పార్కుకు వాడుకునే వెసులుబాటు ఉందంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి పెద్ద పార్కుకు నీటి సౌకర్యం కల్పించి పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్త బోరు వేస్తామంటూ కాలయాపన

పార్కు నిర్వహణ కోసం అధికారులు ఇద్దరు కార్మికులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పార్కులో ఉన్న బోరు బావి అడుగంటిపోవడంతో వారిలో ఒకరికి జీతం ఇవ్వడం లేదని వాపోతున్నారు. కొత్త బోరు వేస్తామని రెండు నెలల నుంచి చెబుతున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు లేవని వారు చెబుతున్నారు. బోరు వేసే వరకు ట్యాంకర్ ద్వారా నీటిని ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని.. అయితే ఎప్పటి నుంచి ఆ ఏర్పాట్లు చేస్తారో స్పష్టత లేదన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు కాలనీ పక్కనుంచి వెళ్తున్న మురికి కాలువ నుంచి వచ్చే నీటిని తాత్కాలికంగా చెట్లకు వినియోగించేలా అప్పటి అధికారులు ఏర్పాట్లు చేసేవారని, ప్రస్తుతం అలాంటి ఏర్పాట్లు చేసేవారు లేరని కాలనీవాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు.


ఎండిపోయిన బోరుబావి


నీటి సౌకర్యం లేకపోవడంతో పార్కులో ఎండిపోయిన పచ్చిక బయళ్లు


ఎండిపోతున్న వాకింగ్ ట్రాక్ పక్కన ఉన్న చెట్లు

ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

హుడా ట్రేడ్ సెంటర్ కాలనీ నుంచి ప్రతి సంవత్సరం రూ.లక్షల్లో పన్నులు చెల్లిస్తున్నాం. కాలనీలో ఉన్న పార్కుల నిర్వహణ మాత్రం అధ్వానంగా ఉంటుంది. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి కాలనీలోని పెద్ద పార్కుకు నీటి సౌకర్యం కల్పించాలి. ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి. **- నర్సింహ, స్థానికుడు**

తాత్కాలిక చర్యలు తీసుకుంటాం

పార్కులో బోరు బావి ఎండిపోయిన విషయం నా దృష్టికి వచ్చింది. ఇటీవలే నేను ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్నా. ప్రస్తుతం తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తాం. ఆ తర్వాత బోరు వేయడం లేదా 2వ పార్కు నుంచి పైపులైన్ వేసి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం.

- మహ్మద్ యూసుబ్, ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్, బయోడైవర్సిటీ శేరిలింగంపల్లి


పార్కులో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పటేల్‌కుంట పార్కులో జరుగుతున్న సుందరీకరణ, వాకింగ్ ట్రాక్, ఫౌంటెయిన్ తదితర అభివృద్ధి పనులను కార్పొరేటర్ రోజాదేవి సోమవారం పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీపడకుండా పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.


విశేష వాహనంపై కొలువుదీరిన స్వామివారు

వైభవంగా శ్రీవారి ఆలయ బ్రహ్మోత్సవాలు

భెల్‌కాలనీ, మే 5(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న 57వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి విశేష కైంకర్యాలు జరిగాయి. నిత్యపూజలతో పాటు యాగశాలలో వెంకటేశ్వర మూలమంత్ర హోమం, మహాసుదర్శన హోమం, విష్ణుసహస్రనామ హోమం, సుందరకాండ హోమం చేశారు. సాయంత్రం నిత్యహోమం, స్వామివారికి మల్లెలతో అర్చన, విశేష అలంకరణ జరిగాయి. ఆలయ అర్చకులు రామకృష్ణమాచార్యులు, శ్రీకాంత్ పర్యవేక్షణలో జరుగుతున్న వేడుకల్లో కార్మికులు, కాలనీవాసులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో 'క్రాన్ వెట్' వెటర్నరీ క్లినిక్ ప్రారంభం

హైదరాబాద్ సిటీ, మే 5(ఆంధ్రజ్యోతి): వెటర్నరీ క్లినిక్ సంస్థ క్రాన్ వెట్ తమ నూతన క్లినిక్-క్రాన్ వెట్‌ను గచ్చిబౌలిలో ప్రారంభించింది. జయభేరి ఎన్‌క్లేవ్‌లోని మాపుల్ సెలెస్టియాలో ఉన్న ఈ సెంటర్ డిజిటల్ ఎక్స్-రే, అల్ట్రాసౌండ్ సహా అధునాతన శస్త్రచికిత్సలు, వైద్య మౌలిక సదుపాయాలను అందించనుందని క్రాన్ వెట్ వ్యవస్థాపకులు ప్రతాప్‌సిన్హ్ గైక్వాడ్ తెలిపారు. నగరంలో ఇది తమ మూడవ సెంటర్ అని, ఆరు నగరాలలో సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.


ప్రజావాణిలో అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న జడ్సీ అపూర్వ చౌహాన్

ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

- జడ్సీ అపూర్వ్‌చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, మే 5 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జడ్సీ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జడ్సీ అపూర్వ్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణికి 13 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్‌కు 9, ఇంజనీరింగ్ విభాగానికి 2, ఎలక్ట్రికల్, పార్కులకు సంబంధించి ఒక్కో ఫిర్యాదు వచ్చినట్లు జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.


జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న మాధవరం కాంతారావు

అనధికార వ్యాపార సముదాయాలను తొలగించండి

- స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక చైర్మన్ కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 5 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ సర్వీసు రోడ్డులో అనుమతి లేని వ్యాపార సముదాయాల వల్ల ఆ మార్గంలో రాకపోకలు, పార్కింగ్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వెంటనే వాటిని తొలగించాలని స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక చైర్మన్ మాధవరం కాంతారావు అధికారులను కోరారు. ఈ మేరకు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 నుంచి జేఎన్‌టీయూ వరకు ఉన్న సర్వీసు రోడ్డులో పోకిరీల ఆగడాల వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనుమతులు లేని వ్యాపారులను అక్కడి నుంచి తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే స్థానికులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ అభియాన్ సభ్యులు శ్రీకర్‌రావు, వినోద్‌గౌడ్, నర్స పవన్, తోట రమేశ్, సుధా రవి, రేవతి, గోపి, వెంకటరమణ, ఆకుల రాము, లహరి, భగవంత్‌రెడ్డి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బండి రమేశ్

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేశ్ అన్నారు. స్థానిక వీబీఆర్ గార్డెన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకుల సమావేశం, జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలను చేపడుతోందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ కుట్రలను కాంగ్రెస్ ఎప్పటికప్పుడు తిప్పి కొడుతుందని, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడబిడ్డల వివాహానికి అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.30.03లక్షలు పంపిణీ చేశామని, పేదింటి ఆడబిడ్డల వివాహానికి సాయం చేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్‌యాదవ్, నాయకులు సంజీవరెడ్డి, అక్తర్, ఎండీ ఇబ్రహీం, సమ్మారెడ్డి, ఖాసీం, మహ్మద్ బేగ్, మోజేష్, అష్రాఫ్, కరీం, నర్సయ్య, మంజుల పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హైదర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో మంగళవారం రూ.2.48 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. ఈస్ట్ సాయినగర్, మొగులమ్మబస్తీ, పీజేఆర్ నగర్, దత్తాత్రేయకాలనీ, శంషిగూడ ఇంద్ర హిల్స్, హెచ్ఎంటీ శాతవాహననగర్, జయనగర్‌లో సీసీ రోడ్ల పనులను ప్రారంభించనున్నారు.


కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

సమస్యల పరిష్కారానికి కృషి

- ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, మే 5(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు సమాచారం అందించాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ డివిజన్ ప్రజలకు సూచించారు. సోమవారం డివిజన్‌లోని భరత్‌నగర్, ఎస్పీనగర్‌లో జలమండలి, విద్యుత్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. కలుషిత నీటి సమస్య, లో ప్రెషర్, వీధి దీపాలు, లోవోల్టేజీ తదితర సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్పీనగర్ అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి వినోద, మాజీ అధ్యక్షురాలు జ్యోతిగౌడ్, రాములుగుప్తా, సంతోష్, కృష్ణారెడ్డి, రాజేశ్, శ్రీను, ప్రభు, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

అక్రమ వలసదారులు భారత్‌ను వీడాలి

- బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

కూకట్‌పల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా భారత్‌లో నివాసం ఉంటున్న బంగ్లాదేశ్, పాకిస్థాన్ ప్రజలు వెంటనే దేశాన్ని విడిచి వెళ్లాలని బీజేపీ మేడ్చల్ జిల్లా (అర్బన్) అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు డిమాండ్ చేశారు. అక్రమ వలసదారులు దేశం వీడాలంటూ కూకట్‌పల్లి 121 డివిజన్‌లోని పలు కాలనీల్లో బీజేపీ శ్రేణులు సోమవారం ప్లకార్డులు, ఫ్లెక్సీలు పట్టుకుని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిచర్యలకు పూనుకుందన్నారు. ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరులను ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. దేశ భద్రతకు సంబంధించిన విషయంలో భారత పౌరులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బీజేపీ నాయకులు సూర్యప్రకాశ్‌రావు, సూర్యారావు, పద్మయ్య, నాగరాజు, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



విజేతలతో కార్పొరేటర్ నర్సింహయాదవ్

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఓల్డుబోయినపల్లి, మే 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఓల్డుబోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. మల్లికార్జున కాలనీ భాగ్యశ్రీ గార్డెన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ -2025, తెలంగాణ ఓపెన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు సోమవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ ఆల్ మాస్టర్స్, పురుషులు, మహిళల విభాగాల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరీరంలోని కొవ్వును కరిగించి ఎముకలను దృఢంగా ఉంచేందుకు వెయిట్ లిఫ్టింగ్ దోహదపడుతుందన్నారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకే ఓల్డుబోయినపల్లిలో వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు ఏర్పాటు చేయించినట్టు తెలిపారు. అనంతరం పోటీల నిర్వాహకులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వాహకులు అనిల్, శేషుయాదవ్, అరుణ్‌యాదవ్, విక్రమ్‌యాదవ్, రాకేశ్, నాయకులు జంగయ్య, మన్నె ఉదయ్‌కుమార్, నర్సింగ్‌రావు, ఆనంద్‌యాదవ్, కృష్ణయాదవ్, గణేశ్‌చారి, బుర్రి యాదగిరి, నరేందర్‌యాదవ్, రాజుయాదవ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

- కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో తాగు నీటి సరఫరాలో లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి జలమండలి అధికారులను కోరారు. జలమండలి కూకట్‌పల్లి సెక్షన్ డీజీఎం ప్రియ, మేనేజర్ సతీష్‌తో కలిసి సోమవారం ఆయన రాజీవ్‌గాంధీ నగర్, శ్రీశ్రీ నగర్‌లో పర్యటించారు. సమస్యను ప్రత్యక్షంగా అధికారులకు వివరించారు. స్పందించిన అధికారులు సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని కార్పొరేటర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కార్యదర్శి ఎస్‌కే సురేశ్, సీనియర్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, సోఫీ, షేక్ అరబ్, కృష్ణ, కిట్టు, దుర్గేశ్, షహిదాబేగం తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

గంజాయి విక్రయదారుల అరెస్ట్

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు సోమవారం పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డివిజన్ మాధవినగర్‌కు చెందిన కుక్కల సంపత్, కనుమూరి సాయి అనే ఇద్దరు వ్యక్తులు ఒడిశా నుంచి గంజాయి తెప్పించుకుని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి నగరంలోని పలు ప్రాంతాల్లో విక్రయించేందుకు సిద్ధమయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం ఆ ఇంటిపై దాడి చేసి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇద్దరిని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. వీరిద్దరితో పాటు మరో వ్యక్తి కూడా గంజాయి అమ్ముతున్నట్టు తెలిసింది. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని, త్వరలోనే పట్టుకుంటామని బాలానగర్ పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

బాలానగర్, మే 5(ఆంధ్రజ్యోతి): సినిమాకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దామోదర సంజీవయ్య కాలనీలో నివసించే లక్ష్మణ్(38) ఈ నెల 1న ఉదయం 10 గంటలకు సినిమాకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఐదు రోజులు అయినా తిరిగి రాకపోవడంతో అతని ఆచూకీ కోసం బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో సోమవారం లక్ష్మణ్ కుటుంబ సభ్యులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. లక్ష్మణ్ తెలుగు, హిందీ, మరాఠీ భాషలు మాట్లాడతాడని, అప్పుడప్పుడు మతిస్థిమితం లేనట్లు వ్యవహరిస్తాడని అతని సోదరుడు నాగేశ్ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ తెలిపారు.

అప్పు ఇచ్చిన వారి ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్యాయత్నం


శ్రీనివాస్

గాజులరామారం మే 5(ఆంధ్రజ్యోతి): అప్పు ఇచ్చిన వ్యక్తి తిరిగివ్వాలని ఒత్తిడి చేయడంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సూరారం పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ భరత్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీనివాస్, లక్ష్మి దంపతులు 20 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి సూరారంలోని శివాలయనగర్‌లో ఉంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం అదే ప్రాంతంలో ఉంటున్న ఆశాబేగం, యూసూబ్ దంపతుల వద్ద శ్రీనివాస్ రూ.9 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఈ మొత్తానికి నెలకు వడ్డీ రూ.36 వేలు కట్టే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. వడ్డీ కట్టలేని పక్షంలో శ్రీనివాస్ ఇంటిని జప్తు చేసుకునేటట్లు ఒప్పంద పత్రంలో రాసుకున్నారు. కొన్ని నెలలుగా శ్రీనివాస్ వడ్డీ కట్టకపోవడంతో ఆశాబేగం శ్రీనివాస్ ఇంటికి వచ్చి డబ్బులు తిరిగివ్వాలని అడిగింది. దీంతో మనస్తాపం చెందిన శ్రీనివాస్ సోమవారం ఉదయం ఆశాబేగం ఇంటి ముందుకు వచ్చి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే 60 శాతం శరీరం కాలింది. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, గతంలో శ్రీనివాస్, లక్ష్మి దంపతులు చిట్టీల వ్యాపారం చేసేవారు. కరోనా సమయంలో చిట్టీలు వేసిన వారు సరిగా చెల్లించకపోవడంతో సుమారు రూ.50 లక్షల వరకు నష్టపోయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. శ్రీనివాస్ భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కమిషనర్ సాబేరు అలీకి వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

20న జరిగే సమ్మెను విజయవంతం చేయండి

నిజాంపేట్, మే 5(ఆంధ్రజ్యోతి): మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం పిలుపునిచ్చారు. ఈ మేరకు నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ సాబేరు అలీకి ఏఐటీయూసీ నాయకులు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మికులు చేస్తున్న పోరాటాలతో లేబర్ కోడ్‌ల అమలు ఆలస్యమైనా, ఇప్పుడు అమలుచేసి కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలబిందెల శ్రీనివాస్, మున్సిపల్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాథ్‌రావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన పార్కును కాపాడాలి


వినతిపత్రం అందజేస్తున్న సతీష్

నిజాంపేట్, మే 5 (ఆంధ్రజ్యోతి): కబ్జాకు గురైన వీఎస్ఆర్ పార్కును కాపాడాలని మేడ్చల్ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియకు బీజేపీ ఎస్ఎంసీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ వినతిపత్రం అందించారు. నిజాంపేట్ కార్పొరేషన్‌లోని సర్వే నెంబరు 142, 143, 144లో ఉన్న 2.35 ఎకరాల యూఎల్‌సీ ప్రభుత్వ స్థలంలో ఎండీఆర్ పార్కును ఏర్పాటు చేశారు. అయితే 2023 సెప్టెంబర్‌లో అప్పటి ఆర్‌డీఓ మల్లయ్య, కమిషనర్, తహశీల్దార్ సహాయంతో తప్పుడు ఉత్తర్వులు పొంది కబ్జాదారులు పార్కులో ఏర్పాటు చేసిన మొక్కలను ధ్వంసం చేశారని వారు వెల్లడించారు. పార్కు స్థలాన్ని కాపాడి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.





ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

దుండిగల్, మే 5(ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాల్లోని పేదల అభ్యున్నతికి ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు గవర్నర్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఈబీసీ విద్యార్థులకు సైతం వర్తించేలా చూడాలని, కేంద్రంలోనూ జాతీయ ఈబీసీ కార్పొరేషన్, వెల్ఫేర్ డిపార్టుమెంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఓసీ కులాల ఆత్మగౌరవం, ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా దూషించే వారిపై ప్రభుత్వం సుమోటోగా తీసుకొని కేసులు నమోదు చేయాలని, రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ఓసీ కులాలను విమర్శించే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్ రావు, జనార్ధన్, యాదగిరిరావు, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

అప్పు ఇచ్చిన వారి ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్యాయత్నం


శ్రీనివాస్

గాజులరామారం మే 5(ఆంధ్రజ్యోతి): అప్పు ఇచ్చిన వ్యక్తి తిరిగివ్వాలని ఒత్తిడి చేయడంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సూరారం పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ భరత్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీనివాస్ , లక్ష్మి దంపతులు 20 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి సూరారంలోని శివాలయనగర్‌లో ఉంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం అదే ప్రాంతంలో ఉంటున్న ఆశాబేగం, యూసూబ్ దంపతుల వద్ద శ్రీనివాస్ రూ.9 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఈ మొత్తానికి నెలకు వడ్డీ రూ.36 వేలు కట్టే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. వడ్డీ కట్టలేని పక్షంలో శ్రీనివాస్ ఇంటిని జప్తు చేసుకునేటట్లు ఒప్పంద పత్రంలో రాసుకున్నారు. కొన్ని నెలలుగా శ్రీనివాస్ వడ్డీ కట్టకపోవడంతో ఆశాబేగం శ్రీనివాస్ ఇంటికి వచ్చి డబ్బులు తిరిగివ్వాలని ఒత్తిడి చేసింది. దీంతో మనస్తాపం చెందిన శ్రీనివాస్ సోమవారం ఉదయం ఆశాబేగం ఇంటి ముందుకు వచ్చి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే 60 శాతం శరీరం కాలింది. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, గతంలో శ్రీనివాస్, లక్ష్మి దంపతులు చిట్టీల వ్యాపారం చేసేవారు. కరోనా సమయంలో చిట్టీలు వేసిన వారు సరిగా చెల్లించకపోవడంతో సుమారు రూ.50 లక్షల వరకు నష్టపోయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. శ్రీనివాస్ భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్

విశ్రాంత ఉపాధ్యాయుడికి సత్కారం

పేట్‌బషీరాబాద్, మే 5(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గురుమూర్తినగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన సీహెచ్ సుదర్శన్ ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్ ఆయన కార్యాలయంలో ఉపాధ్యాయుడిని శాలువాతో సత్కరించారు. అనంతరం విజయ్‌శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎంతోమందిని సుదర్శన్ తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాణి, నందానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో పార్కును అభివృద్ధి చేయాలి

పేట్‌బషీరాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని వైష్ణవి ఎన్‌క్లేవ్‌లోని పార్కును అభివృద్ధి చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు అసోసియేషన్ సభ్యులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైష్ణవి ఎన్‌క్లేవ్ కాలనీలో రోడ్డు నెం.2 సమీపంలో గల పార్కును అభివృద్ధి చేసి పిల్లలు ఆడుకునేలా ఆట సామగ్రిని ఏర్పాటు చేయాలని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి రాకేష్ కోరారు. అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు త్వరలోనే పరిష్కారం

కుత్బుల్లాపూర్, మే 5(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేసినట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 1, ఇంజినీరింగ్‌కు 2, విద్యుత్‌కు 1.. గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 6, విద్యుత్ విభాగానికి ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఫిర్యాదులను పరిశీలించి త్వరలో పరిష్కారం చూపుతామని వారు వెల్లడించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

జీడిమెట్ల, మే 5(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అనారోగ్యంతో బాధపడుతున్న గుర్తుతెలియని వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.



వరదనీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

గాజులరామారం మే 5 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వరద నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని పలు శాఖల అధికారులతో కలిసి ఓక్షిత హిల్స్-2 కాలనీలో పర్యటించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్ ఎస్ఈ చెన్నారెడ్డి, ఈఈ కృష్ణప్ప, వాటర్‌వర్క్ అధికారులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను కోరారు. జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నెలకొన్న సమస్యలపై ఆయన అధికారులు, లబ్ధిదారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఆలోచనతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకల సదుపాయాలతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేశారన్నారు. ఇళ్లు పొందిన వారు అక్కడ నివసించేందుకు అసరమైన సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం అలసత్వం వహించడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, రవాణా సౌకర్యం, ప్రార్థన మందిరాలకు స్థలాల కేటాయింపు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డు, హెచ్ఎండబ్ల్యూ, విద్యుత్, మున్సిపాలిటీ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో పాటు నిజాంపేట్, బాచుపల్లి, కైసర్‌నగర్, దుండిగల్, డిపోచంపల్లి, బహదూర్‌పల్లి 2బీహెచ్‌కే లబ్ధిదారులు పాల్గొన్నారు.







ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం

పేట్‌బషీరాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని జలమండలి జీఎం అశోక్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌పీ కాలనీలోని జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో 8 డివిజన్‌లకు చెందిన కాలనీల అసోసియేషన్ సభ్యులు, కార్పొరేటర్ శేషగిరి వినతిపత్రాలు అందజేశారు.







ఆర్టీసీ బస్ సర్వీసులు పునరుద్ధరించాలి

జీడిమెట్ల, మే5(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్‌లోని కాలనీలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంఎస్ వాసు కోరారు. ఈ మేరకు డివిజన్ బీజేపీ నాయకులు జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అపురూపకాలనీ, సికింద్రాబాద్, సుభాష్‌నగర్ లాస్ట్‌బస్టాప్, పాండుబస్తీకి గతంలో ఉన్న సర్వీసులు రద్దుచేశారని, వాటిని తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీ ఈటల రాజేందర్ డిపో మేనేజర్‌కు ఫోన్‌చేసి తక్షణమే ప్రజలకు ఉపయోగకరమైన బస్సు సర్వీసులను ప్రారంభించాలని సూచించారు. దీంతో రెండు రోజుల్లో కాలనీలను సందర్శించి సర్వీసులను పునరుద్ధరిస్తామని మేనేజర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శాంపూర్ విజయేందర్‌రెడ్డి, శ్రీరాములు, గిరిబాబు, సత్యనారాయణ, భద్రయ్య, చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

















